

# ప్రళయం

కథా సంకలనం

సంపాదకుడు

**చలపాక ప్రకాష్**

# "నేనున్నాగా ..."

## - రంగనాథ రామచంద్రరావు

సెల్.నెం.9059779289

చీకట్లును చీలుస్తూ సూర్యుడు వేల కాంతులతో ఆకాశంలోకి వచ్చాడు.

అతడి కిరణాల తాకిడికి తుంగభద్ర ఒళ్ళంతా పులకరించినట్టు పరవశంతో పరవళ్ళు తొక్కింది.

గుడిలోని గంట మధురంగా మోగింది.

గుడిగోపురం మీద కూర్చున్న పక్షులు రెక్కలు కొట్టుకుంటూ ఆకాశంలోకి ఎగిరాయి.

మడుగు నీళ్ళ బిందెను మోసుకుంటూ లోపలికి వస్తున్న విశాలాక్షి నేరుగా వంటింట్లోకి వెళ్ళి బిందెను దింపి సంస్కృత పాఠశాలకు వేళ అవుతూ ఉండటం గమనించి కొడుకు మాధవను పిలుస్తూ –'నాయనా ! మాధవా ! పాఠానికి వేళవుతోంది" అంటూ కేకేసింది.

తల్లి పిలుపులు వినిపిస్తున్నా పెరట్లో జామ చెట్టు కింద కూర్చొని రామ శబ్దాన్ని వల్లెవేస్తున్నవాడు తల్లికి తను చేస్తున్న పని తెలిసేలా మరింత గట్టిగా –'రామః రామౌ రామాః ! హే రామ హే రామౌ హే రామాః !!' అని ఆవృత్తి చేయసాగాడు.

అంతలో –

పెరట్లోని ఓ మూలలో ఒంటరిగా పొడుగ్గా నుంచున్న మునగచెట్టు మీద కూర్చొనున్న కాకి కావు కావుమని అరిచింది.

మాధవుడు వల్లెవేస్తున్న రామ శబ్దాన్ని ఆపి చెట్టు మీది కాకి వంక చూశాడు.

హఠాత్తుగా వాడికి తల్లి అప్పుడెప్పుడో చెప్పిన మాట గుర్తుకు వచ్చింది. కాకి అరిస్తే తప్పకుండా బంధువులు వస్తారని అమ్మ చెప్పిన మాట మనసులో మెదలటంతో వాడికి ఎక్కడలేని హుషారు వచ్చింది. వాడి చిట్టి బుర్రలోకి ఎన్నో ఆలోచనలు గంతులు వేశాయి. 'బంధువులు ఇంటికి వస్తే' –ఆ ఆలోచనే వాడికి ఎక్కడలేని ఆనందాన్ని




# ప్రళయం

## - చలపాక ప్రకాష్ సెల్.నెం.9247475975

"బెజవాడకి ఈ రాత్రి కాళరాత్రి కానున్నదా?... విజయవాడ నగరం జలదిగ్బంధంలో కూరుకుపోయి... జలప్రళయంతో జలసమాధి కానున్నదా?... చరిత్రలో బ్రహ్మంగారు చెప్పినట్లు కృష్ణమ్మ, ఇంద్రకీలాద్రిపైనున్న దుర్గమ్మ నత్తును తాకనున్నదా?... ఈనాటి పరిస్థితిని చూస్తే అవుననే అనిపిస్తున్నది...వివరాలలోకెళితే-

దేశంలో కుండపోతగా కురుస్తున్న వర్షాలదాటికి కృష్ణానది ఎగువప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి భారీగా ఉంది. దీని ప్రభావంతో మన రాష్ట్రంలోని శ్రీశైల జలాశయానికి ఇంతవరకు చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో భారీ వరద ప్రవహిస్తోంది. దీని ఉధృతి ఎలా ఉందంటే.. నిన్న రాత్రి అతి ప్రమాదకరమైన పరిస్థితిలో ప్రకటించే ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరికను ప్రకటించారు. ఇప్పుడు ఆ ఒకటో నెంబరు ప్రమాదహెచ్చరిక స్థాయి దాటిపోయి, డ్యాము మునిగిపోయి పైనుండీ నీరు దిగువకు కారడం... మా మాటలకు ఊతమిచ్చినట్లైంది.

ఒకపక్క ఎగువనుండి వస్తున్న వరదకు తోడు మరొకపక్క రాష్ట్రంలోను భారీ కుంభవృష్టి కారణంగా ఇప్పటికే నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు అన్నీ ఎత్తివేయడం... దిగువనున్న విజయవాడ ప్రకాశం బ్యారేజికి మాటలకు చెప్పలేనంత భారీ వరద చేరి, ఇప్పటికే నగరంలో లోతట్టు ప్రాంతాలన్నీ జలదిగ్బంధంలో కూరుకుపోయాయి. అసలే 'గోరుచుట్టుతో బాధపడుతుంటే దానిమీద రోకలిపోటు' అన్న చందంగా ఇప్పుడు శ్రీశైల

# మరో ఉప్పెన

- వడలి రాధాకృష్ణ సెల్.నెం.9985336444

"వీడ్ని చూస్తుంటే చాలా అసూయగా ఉందే నాకు" తల్లిని కరుచుకొని ఒదిగి పడుకున్న కొడుకును చూస్తూ అన్నాడు వెంకటరమణ. ఆ దగ్గరితనాన్ని తాను కోల్పోయిన బావం కన్పించింది అతడి గొంతులో.

మంచాన్ని ఆనుకొని తనకు దగ్గరగా కూర్చున్న భర్త బుగ్గ మీద కొంటెగా పొడిచింది అమృత.

కొడుకు తలను నిమురుతూ "వీడు అసలు నాకు పుట్టిన వాడేనా అమృతా!" అన్నాడు వెంకటరమణ. అతడి పెదాల మీద చిరు మందహాసం.

వెంకటరమణ చెవిని ఒక గుంజు గుంజింది అమృత.

"పరాచికమా!"

"అది కాదు! ఎప్పుడూ అమ్మా అమ్మా అంటూ నీ ఊసేగాని నాన్న అంటూ ఒక వెధవ ఉన్నాడని వీడికి తెలియదే!!".

"ఒదిగి ఒదిగే కదయ్యా వీణ్ణి కన్నావు"

గాలికి కొట్టుకుంటున్న కిటికీ రెక్కలకేసి చూసింది అమృత. ఇంటి పైకప్పు పెంకుల పగుళ్ళలోంచి మెరుపులు స్పష్టంగా కనిపిస్తూంటే ఉరుముల శబ్దానికి కదిలిన చెట్టుకొమ్మల గలగలలు వింతగా వినిపిస్తున్నాయి.

"నిన్నా మొన్నా లేదు. ఇప్పుడు గాలికూడా మొదలయినట్లుంది" కిటికీ తలుపులు వేయటానికి లేచాడు వెంకటరమణ.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Pralayam](http://kinige.com/book/Pralayam)**

* * *